ప్రజాశక్తి

శనివారం 17 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

'ఫ్యాన్' స్విచ్ ఆపటానికి కార్మికులు సిద్ధం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

▲ 4లో

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నాగార్జున, అధికారులు

యడ్లపల్లిలో సిఎం జగన్ పర్యటన

▶ 8లో

'గడపగడపకూ..' తిరగాల్సిందే..

- 100 రోజుల్లో బాగా పనిచేసిన వారికే టిక్కెట్లు
- ఎన్నికల వ్యూహంతో కీలక నిర్ణయాలు

వర్క్‌షాపులో మాట్లాడుతున్న సిఎం జగన్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికలు వచ్చే వరకూ గడపగడపకూ తిరగాల్సిందేనని సిఎం జగన్ పార్టీ నేతలను ఆదేశించారు. పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో శుక్రవారం నాడు ఆయన సమీక్ష చేశారు. ఇప్పటివరకూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన నివేదికను వర్క్‌షాపులో ప్రవేశపెట్టారు. ఎవరు ఎలా తిరగారనేది వెల్లడించారు. జిల్లాలో సీనియర్ నేత ఒకరు వెనుకబడ్డవారిలో ఉన్నారు. అయితే గతం కన్నా జిల్లాలో నేతలు ఎక్కువగా తిరిగారు. ఎన్ని రోజులు తిరిగారు? ఎన్ని గంటలు తిరిగారనే సమాచారం కూడా ఎమ్మెల్యేల ముందుంచారు.

రానున్న కాలంలో అందరూ ప్రతి గడపకూ వెళ్లాలని, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరును గమనించాలని సూచించారు. గడపగడపకూ సరిగా తిరగలేని నేతలను గట్టిగా హెచ్చరించారని నేతల్లో చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల వ్యవహారం కూడా ఈ కార్యక్రమానికి ముడిపెట్టారని సమాచారం. 100 రోజుల్లో మళ్లీ సమీక్ష ఉంటుందని, అప్పటికి బాగా తిరిగిన వారికే టిక్కెట్లు కేటాయిస్తామని సంకేతాలు ఇచ్చారు. ఈ వంద రోజుల్లో పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఇక ఎన్నికల వ్యూహంతో కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుని ఎమ్మెల్యేలకు చెప్పారు. ఎన్నికలకు ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లుగా పార్టీ నేతలను నియమించాలని సిఎం జగన్ సూచించారు. వాలంటీర్ పరిధిలో ఇద్దరు గృహవర్కర్లను కూడా పెట్టుకోవాలని సూచించారు. వీరంతా రానున్న ఎన్నికల నాటికి ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలతో పాటు పూర్తిగా తమ ఆధీనంలో జనం ఉండేలా చేసేందుకు పనిచేయాలని సూచించినట్లు సమాచారం. తక్షణం ఈ నియామకాలు చేపట్టనున్నారు. మళ్లీ పెద్దఎత్తున పార్టీ నుంచి నియామకాలు జరగనున్నాయి. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు ఈ బాధ్యతలను చూడాలని సిఎం ఆదేశించారు. జిల్లా నుంచి మంత్రి ఆదిమూలపు సురేష్, సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు సమావేశానికి హాజరయ్యారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ మాధవన్

పొదుపు చర్యలు పాటించాలి

సబ్ కలెక్టర్ మాధవన్

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యుత్ ఉత్పత్తి ఖర్చుతో కూడుకున్నదని, దాన్ని పొదుపుగా వినియోగిస్తే బిల్లు తగ్గడంతో పాటు ఇంధనాన్ని ఆదా చేసిన వారమవుతామని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. ప్రతి ఒక్కరూ పొదుపు చర్యలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మార్కాపురం పట్టణంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనను సబ్ కలెక్టర్ సేతు మాధవన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ ఆదాతో కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం విద్యుత్ ఇఇ పివి. నాగేశ్వరరావు, డిఇఇ సియానాయక్, విద్యుత్ ఎఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరం : టిడిపి

ప్రజాశక్తి-వెలిగండ్ల

వైసిపి పాలనలో నిరుద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారినట్లు టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వెదుళ్ళచెరువు ఎస్‌పి కాలనీలో ఇందేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికీ తిరిగి వైసిపి అసమర్ధ పాలనను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు నరకం అనుభవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, తెలుగు రైతు మండల అధ్యక్షుడు మీనిగ కాశయ్య, నియోజకవర్గ ఎస్‌సి సెల్ నాయకులు గోనా ప్రతాప్, మోటాటి సుబ్బారెడ్డి, ఎస్‌సి సెల్ మండల నాయకులు గోనా వెంటయ్య, ఆవుల మాలకొండారెడ్డి, నలబోతల నాగరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు వెంగయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, గురువయ్య పాల్గొన్నారు. **తర్లుపాడు :** మండలంలోని సీతానాగులవరం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజల ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఎంపీపీ ఏసుదాసు, వాణిజ్య విభాగం కార్యదర్శి గోపినాథ్ చౌదరి, మండల యూత్ అధ్యక్షుడు వెంకట్‌యాదవ్, నాయకులు సాధం వీరయ్య, కోలగట్ల కాశీశ్వరరెడ్డి, నంబూల లక్ష్మయ్య, షైక్ ఖైరు, గౌతుకట్ల సుబ్బయ్య, సోమయ్య, బోగినేని చిరంజీవి, గుర్రపుశాల నరసింహ, పెసల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

పెద్దదోర్నాల : వైసిపి నాయకుడు కాసా రఘునాథరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వైపిసి మండల కన్వీనర్ గంటా వెంకట రమ ణారెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి నాయకులు మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటిండెంట్ భాస్కర్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, నాయకులు రంగారెడ్డి, అమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, కాసా సుబ్బారెడ్డి, అంజిరెడ్డి, మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అశోక్‌బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు జన్మదిన వేడుకలు వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు రోడ్డు వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కట్టా శోభారాణి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, వైసిపి నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వర్లు, దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు, సలీం బాషా, షేక్ సలీం, షేక్ పటేల్, సోమిశెట్టి సురేష్, కూనపురెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు. **కొండపి :** వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూడి అశోక్‌బాబు జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొట్టిపాటి మురళి, ఆరికట్ల కోటిలింగయ్య, ఆరికట్ల హరినారాయణ, పోకూరి కోటయ్య, రాజీవ్ చౌదరి, కట్టా రమణయ్య పాల్గొన్నారు. **టంగుటూరు :** వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరు పంచాయతీ పరిధిలోని వెంకటాయపాలెం ఎంపిపి పాఠశాల, ఆర్‌సిఎం మిషనరీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. మండలంలోని కారుమంచి గ్రామంలో వినికిడి సమస్యతో బాధపడుతున్న మనం అంకరాజుకు వైసిపి నాయకులు ఆనం సత్యనారాయణరెడ్డి, మన్నం వెంకయ్య, వికలాంగుల సంఘం జిల్లా యూనియన్ నాయకులు వసుమర్తి రాజేష్ చేతుల మీదుగా వినికిడి యంత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **పొన్నలూరు :** స్థానిక ఎండిపిఒ కార్యాలయంలో వైసిపి కొండపినియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి బాలకోటిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మహేష్ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

ఆరామ క్షేత్రం కూల్చివేత విషయంలో ...

ఎలాంటి సంబంధం లేదు : వైసిపి

ప్రజాశక్తి-పొదిలి

విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రంలో అక్రమ నిర్మాణాలు జరిగాయని వాటిని కూల్చివేయాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, ఆ ఉత్తర్వుల మేరకు అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేశారే తప్ప అందులో అధికార పార్టీకి ఎలాంటి సంబంధమూ లేదని వైసిపి నాయకులు తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన ఓ వ్యక్తి స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి వ్యక్తిగత స్వార్ధంతో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించినట్లు తెలిపారు. అద్దెలు వసూలు చేస్తూ విశ్వ బ్రాహ్మణులను మభ్యపెట్టేందుకు ఆరామ క్షేత్రం అని పేరు పెట్టారన్నారు. అక్రమంగా కట్టిన భవనాలను కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేస్తే అందరినీ ప్రక్క దారి పట్టించేందుకు ఆక్రమణదారులు తమపై అవాకులు చెవాకులు మాట్లాడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అవాకులు చావాకులు పేలిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, కార్పొరేషన్ డైరక్టర్ జూపల్లి ఏడుకొండలు, వైసిపి జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీను, దేవస్థానం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షుడు పులగొర్ల శ్రీనివాసులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కె.మస్తాన్ వలి, ఉద్యోగ సంఘం నాయకులు గూడూరి వినోద్ కుమార్, ఆముదాలపల్లి సర్పంచి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

అఖిల భారతీయ రైతు మహాసభల జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-తర్లుపాడు

కేరళలో నిర్వహిస్తున్న అఖిల భారతీయ 35 రైతు మహాసభలకు సంఘీభావంగా మండల పరిధిలోని మీర్జాపేటలో రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి యేర్వ పాపిరెడ్డి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పెరికే బాబు, కాశింపీరా, పి.గురవయ్య, జి.గురవయ్య, పి.రమేష్, ఆర్.పుల్లారెడ్డి, పి.చౌరీపోలయ్య, జి.పుల్లయ్య, డి.వెంకటేశ్వర్‌రెడ్డి, పి.చిరంజీవి పాల్గొన్నారు..

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

జరుగుమల్లి : మండల పరిధిలోని నందనవనం గ్రామానికి చెందిన దివంగత స్వర్ణ వెంకటేశ్వర రావు కుమారుడు వెంకట సిద్ధార్ధ వివాహ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నందనవనం గ్రామ సర్పంచి కొమ్మాలపాటి ప్రవీణ్, సింధుజ, గామస్తులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కూచిపూడిపల్లి చెందిన దుగ్గా లక్ష్మీదేవి భర్త శ్రీనివాసులుకు కనిగిరిలోగల సర్వేనెం 296-ఏ 720 స్వాయర్ యాడ్స భూమికి సంభందించిన డాక్యుమెంట్ నెం:1263-2007 ఇంటినుంచి జెరాక్స్ తీసుకు వెళ్లేందుకు ఆటోలో వెళ్తుండగా పోయినది. ఎవరికైనా దొరికినచో క్రింది చిరునామా కు తెలియజేయగలరు.

ఇట్లు
దుగ్గా లక్ష్మీదేవి భర్త శ్రీనివాసులు
డోర్ నెం 5-112,పాతకూచిపూడిపల్లి
కనిగిరి
సెల్ : 9346620829

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి నెం:17/2020
ఓ.ఎస్ నెం:55/2016

శింగమనేని శ్రీనివాసరావు ....డి.హెచ్.ఆర్
వర్సెస్
అన్నెం పోలేశ్వరరావు .... **జెడిఆర్**
టు
అన్నెం పోలేశ్వరరావు తండ్రి ఆదిమూర్తి ,
శాంతినగర్ ,అద్దంకి మండలం.

పై నెంబర్ ఇపిలో డిక్రీ హెూల్డర్ (ఆర్డర్ 21 రూల్ 66 సిపిసి) ఇ.పి షెడ్యూల్ దాఖల ఆస్తిని వేలం వేయమని పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది 23-12-2022 న వేసినారు. ఆరోజు ఉదయం 10.30. నిముషములకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి నీ ఆక్షేపణలు తెలియపరచకోగలరు. లేనిచో నీ పరోక్ష మందు పిటిషన్ తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

అద్దంకి **కరి రామకృష్ణారావు**
తేది: 16.12.22 **బిఏ.ఎల్ ఎల్ బి**
డిక్రీ హెూల్డర్ తరఫు న్యాయవాది
అద్దంకి

గరవయ్యకు నివాళి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని గనివెనపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గురవయ్య అకాల మృతి బాధాకరమని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. గుండెపోటుతో మృతిచెందిన పాలూరి గురవయ్య మతదేహాన్ని శ్రీనివాసరెడ్డి శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గురవయ్య మృతి తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగడపల్లి సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచి పాలూరి లక్ష్మీవెంకటేశ్వర్లు, ఎస్‌సి సెల్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కోటేశ్వరరావు, నాయకులు పి.కాశయ్య, ఆకుమల్ల కాశయ్యలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెంబర్ : 59/2019

షేక్ పర్వీన్ బాబి మరియు ఇతరులు ...వాది
వర్సెస్
పేరబోయిన గురు మూర్తి ...ప్రతివాది
టు,
పేరబోయిన గురుమూర్తి,
బాల గురవయ్య, బెస్తపాలెం, బిసి కాలనీ,
విశ్వనాథపురం, పొదిలి, ప్రకాశం జిల్లా.

దావాసమను

పై నెంబర్ దావా తేదీ : 29-12-22దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 29-12-2022 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు)
తేది :16-12-2022
వాయిదా తేదీ 29-12-2022 ఇట్లు
ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ. ఎస్. నెంబర్ 39/2020

తాళ్లపల్లి తిరుపతయ్య ...వాది
వర్సెస్
తాళ్లపల్లి శ్రీను మరియు ఇతరులు ...ప్రతివాది
టు,
ఇంకొల్లు రమణ అలియాస్ రమణమ్మ,
తండ్రి లేట్ పెద్ద గురవయ్య,
భర్త కోటేశ్వరరావు, చాకలి పాలెం, పుట్ట చెరువు పాలెం గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

దావాసమను

పై నెంబర్ దావాలో వాది నీ పైన, నీ సోదరులపైన భాగ పంపిణీ కొరకు దావా దాఖలు చేసి ఉన్నాడు. అందు పై దావాలో నీ నోటీసు నిమిత్తము తేదీ : 14-01-2023కి వాయిదా వేయబడిఉన్నది. కావున ఇందుమూలముగా నీకు తెలియజేయడం ఏమనగా పై తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు)
తేది :16-12-2022
వాయిదా తేదీ 14-01-2023 ఇట్లు
షేక్ అజీజ్,
అలవల సురేష్ కుమార్,
వాది తరుపు న్యాయవాదులు,
పొదిలి, ప్రకాశం జిల్లా.

ప్రజాశక్తి
శనివారం 17 డిసెంబరు 2022

పెట్రోల్ బంకులో అధికారుల తనిఖీలు

బంకు నిర్వాహకురాలిని విచారించిన సిబ్బంది ● డీజిల్ ట్యాంకర్ల పరిశీలన, శాంపిల్స్ సేకరణ

ప్రజాశక్తి-చీరాల

డీజిల్‌లో నీళ్లు కలిపి విక్రయాలు చేస్తున్నారంటూ కారంచేడు గేటు వద్ద ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంకుపై ఆటో డ్రైవర్ శ్రీను చేసిన ఆరోపణలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో శుక్రవారం అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విజయ సారథి, జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ లిల్లీ.. పెట్రోలు బంకు నిర్వాహకురాలు టీ పద్మజను విచారించారు. సిబ్బందితో కలిసి పెట్రోల్ బంకును తనిఖీ చేశారు. డీజిల్ ట్యాంకర్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాల కొలతలను, శాంపిల్స్‌ను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మీడియాలో వచ్చిన కథనాలను గుర్తించి పెట్రోల్ బంకులో తనిఖీలు చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. అయితే పూర్తి వివరాలు పరిశీలన తర్వాత వెల్లడిస్తామని అన్నారు. ప్రస్తుతం పెట్రోల్ బంక్‌లో తనిఖీలు నిర్వహించామన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు. అనంతరం బంకు నిర్వాహకురాలు పద్మజతో పలు విషయాల గురించి మాట్లాడి పెట్రోలు బంకు రికార్డులను పరిశీలించారు. అయితే ఇదిలా ఉండగా గతంలో ఇదే పెట్రోల్ బంకుపై అనేక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అప్పుడు జిల్లా అధికారులు తనిఖీలు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్వాహకులను హెచ్చరించారని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత ఉన్నత అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లయితే ఇలాంటి సంఘటనలు కొంతవరకు నివారించవచ్చని వాహనదారులు అంటున్నారు. వారి వెంట ఎన్‌ఫోర్స్‌మెంట్ పర్యాచరు, చీరాల డీటీలు దేవరాజు, ఓంకార్ తదితరులు ఉన్నారు.

పెట్రోల్ బంకులో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

హత్యకేసులో నిందితుడు అరెస్టు: డిఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఒంగోలు నగరంలో ని రామ్‌నగర్ 3వ లైనులో జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఒంగోలు డిఎస్‌పి యు నాగరాజు తెలిపారు. శుక్రవారం స్దానిక డిఎస్‌పి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. మృతుడు బండి చెంచురత్నం(57) రామ్‌నగర్ 3వ లైను రోడ్డు మార్జిన్‌లో టికొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతను అదే లైన్‌లో నివాసముంటున్నాడు. అయితే అదే ఇంటిపై పెంట్ హౌస్ సందు ముద్దాయి నాగావలి నివాసముంటున్నాడు. అతను ఆటో నడుపుతుంటాడు. అయితే అతను తన స్నేహితులతో కలసి అతని టీ దుకాణం వద్ద మద్యం సేవించేందుకు గ్లాసులు అడిగిన సమయంలో అతనితో గొడవ జరగగా ఆ సమయంలో పోలీసులకు చెప్పడంతో వారు అతడిని మందలించారు. ఈ నెల 11వ తేదీన నిందితుడు అతని స్నేహితులతో కలసి ఇంటి వద్దకు వచ్చి అతనితో గొడవపడ్డారు. అయితె అతని తల్లి వచ్చి నాగావలిని పైకి తీసుకువెళ్లింది. వెళ్లే సమయంలో మృతుడిని చంపుతానని నిందితుడు బెదిరించారు. అక్కడ నుంచి ఇంటి పైకి వెళ్లి చెంచురత్నం కింద ఇంటి యజమానితో మాట్లాడుతుండగా పైనుంచి నాగావలి బండరాయిని అతని తలపై వేయడంతో అతను స్పృహ కోల్పోయారు. దీనితో అతని భార్య వెంటనే రిమ్స్‌కు తీసుకువెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు హస్పటల్‌కు తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంతో ప్రతిభ కనపరచిన 2 టౌన్ సిఐ రాఘవరావు, సిబ్బందిని ఎస్‌పి అభినందించినట్లు తెలిపారు.

ముస్లిముల చైతన్య సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ముస్లింలను ఐక్యపర్చి వారి సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించేందుకు భట్టిప్రోలు ముస్లిం షాదీఖానాలో చేపట్టిన ముస్లిం చైతన్య సదస్సును జయప్రదం చేయాలని ముస్లిం కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు షేక్ సలీమ్, ఇస్మాయిల్, భాజాన్‌లు శుక్రవారం మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ షబ్బీ పాల్గొంటారని తెలిపారు. ముస్లింలకు జరుతున్న అన్యాయం, వారి హక్కుల గురించి యువతకు దీశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పేదల సంక్షేమానికి ప్రత్యేక కృషి

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

ప్రజాశక్తి-రేపల్లె

పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని నల్లూరు నార్త్ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కులమతాలకు, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. మైనార్టీలకు సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలోగాని, గ్రామంలోగాని ప్రజలకు సత్వరమే సేవలను అందించేందుకు ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ఎంతగానో ప్రఖ్యాతిగాంచిందని అన్నారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాలు సైతం రైతులకు అవసరమైన సేవలు అందిస్తూ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇంకా సమస్యలు ఉంటే ప్రజాప్రతినిధులే స్వయంగా ప్రతి ముంగిటకు వెళ్లి తెలుసుకుని పరిష్కరించేలా ఈ గడప గడపకూ మన ప్రభుత్వం రూపుదిద్దుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, వైసీపీ జిల్లా కార్యదర్శి గరికపాటి భానుకోటి, జడ్పీటీసీ బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ మేడికొండ అనిల్, సర్పంచ్ పుట్టగుంట హేమలత, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పాస్టర్లకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-దరిశి

బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నేడు పొదిలి రోడ్డులోని శ్రీకర ఫంక్షన్ హాలు (శ్రీలక్ష్మీ వెంకటేశ్వర కల్యాణ మండపం)లో దరిశి నియోజకవర్గంలోని పాస్టర్లందరికీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దరిశి మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డిలు పాల్గొని పంపిణీ చేయనున్నట్లు వారి ప్రతినిధి నరేంద్ర తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి దరిశి నియోజకవర్గంలో పాస్టర్ దంపతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాలి

ప్రజాశక్తి-దరిశి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి పాలనకు, జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు చరమగీతం పాడాలని దరిశి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. శుక్రవారం దరిశిలోని 17వ వార్డులో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వైసిపి పాలనలో ఎవరూ సంతోషంగా లేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ స్టీవెన్, నాయకులు తొలిబాబు, శోభారాణి, గంగా తిరపతిరావు, సందురామయ్య, దారం సుబ్బారావు, ఒగ్గు పవన్, దత్తు, నారాయణ, సైదా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కొంతమంది వ్యక్తులు కులం పేరుతో దూషించారంటూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు మార్టూరు పోలీస్ స్టేషన్‌లో అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చిమ్మిరిబండ ఎస్సి కాలానీకి చెందిన దుడ్డు సుగుణారావుకు గ్రామంలో కొంత వ్యవసాయ భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు, నర్రా రామారావు, జంపని నాగేశ్వరరావులకు కూడా సుగుణారావు పొలం పక్కన భూములు ఉన్నాయి. ఇరు పక్షాల భూముల మధ్య రాకపోకలకు సంబంధించి బండ్లు తిరిగే బాట మధ్యలో ముగ్గురు రైతులు గత నెల 4వ తేదీన పైపులు వేసి తమ భూములకు నీటి సరఫరా చేసుకున్నారు. ఈ క్రమంలో పైపులు లీక్ కావడంతో అందులోని నీరు పక్కనే ఉన్న సుగుణారావు పొలం లోకి వెళ్లడంతో పంటకు నష్టం వాటిల్లింది. ఈ విషయమై సుగుణారావు అతని భార్య జరిగిన నష్టం గురించి సదరు ముగ్గురు రైతులను ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య మొదలైన వివాదంలో సుగుణారావు దంపతులను కట్టా సుబ్బారావు, రామారావు, నాగేశ్వరరావులు కులం పేరుతో దూషించారు. దీంతో విషయాన్ని తన సంఘ పెద్దల దృష్టికి సుగుణారావు దంపతులు తీసుకెళ్లారు. దీంతో సమస్యను పరిష్కరించే దిశగా సంఘపెద్దలు గత నెలరోజులుగా ముగ్గురు రైతులను పంచాయతీకి పిలిచే ప్రయత్నం చేయగా ఆ రైతులు స్పందించలేదు. దీంతో శుక్రవారం సుగుణారావు మార్టూరు పోలీస్ స్టేషన్ లో ముగ్గురు రైతులపై ఫిర్యాదు చేశాడు. దీంతో పై ముగ్గురు రైతులపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సీఐ ఆంజనేయరెడ్డి తెలిపారు.

బైకు ఢీకొని గిరిజనుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మోటారు సైకిల్ ఢీకొని గిరిజనుడైన మండ్లి గురవయ్యకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం సమీపంలో జరిగింది. వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన మండ్లి గురవయ్య నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో గురవయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఎడమ కాలు విరిగింది. గాయపడిన గురవయ్యకు యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలలో ప్రాథమిక చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం మార్కాపురంలోని జిల్లా వైద్యశాలకు తరలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నిందితులకు జైలు, జరిమానా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించే క్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు ద్వారా గుర్తించి నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి మార్కాపురం కోర్టులో హాజరుపరచినట్లు ఎస్ఐ జి కోటయ్య శుక్రవారం తెలిపారు. వారికి వారం రోజులు పాటు జైలు శిక్షతో పాటు రూ.5400 పరిమానా విధించినట్లు చెప్పారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-దరిశి

ఈనెల 14వ తేదీన పొదిలి రోడ్డులోని దద్దాలమ్మ గుడి వద్ద శ్రీ ప్రసన్నాంజనేయ జనరల్ స్టోర్స్‌లో దొంగతనం జరగ్గా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడయిన గుడిపల్లి శ్రీనును అరెస్టు చేసినట్లు డిఎస్‌పి వి నారాయణ స్వామిరెడ్డి తెలిపారు. అతని వద్ద నుంచి రూ.70 వేల నగదు రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణను డిఎస్‌పి అభినందించారు.

కొండ రాళ్లతో వెళుతున్న లారీ

కొండరాళ్ల లారీలతో భయం భయం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మీద నుంచి వెళుతున్న టిప్పర్ లారీలు ఆ లారీలో వెయ్యవలసిన లోడును మించి అధికలోడు వేసుకొని వెళ్తున్న టిప్పర్లు. టిప్పర్ స్థాయిని మించి పైదాకా రాళ్లు వేసుకొని వెళుతుంటే ఏ క్షణాన ఏ రాయి జారిపడుద్దో అని రోడ్డు మీద పోయే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పరిమితికి మించి వేసుకెళ్తున్న లోడ్‌ని తగ్గించి పరిమితి స్థాయిలో ఉన్న లోడింగ్ మాత్రమే వేసి పంపేలాగా చూడాలని, అలా లేనిచో ఒక రాయి జారిపడ్డ కానీ పెద్ద స్థాయిలో ప్రాణహాని జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా టిప్పర్ లారీకి వెనకాల వైపు ఉన్న డోర్లు ఏ క్షణమైనా ఊడి పడిపోయేలాగా ఉన్నాయని, వాటిని చూసి ఇంకా ప్రజలు భయభ్రాంతులకు ఎక్కువగా గురవుతున్నారని పేర్కొన్నారు.

గిద్దలూరులో శుక్రవారం జరిగిన 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి
- ప్రజాశక్తి-గిద్దలూరు

ఫ్యాన్ స్విచ్ ఆపడానికి కార్మికులు సిద్ధం

- బిజెపి సేవలో సీఎం జగన్, చంద్రబాబు, పవన్
- పెరిగిన దళితులపై దాడులు, కౌలు రైతుల ఆత్మహత్యలు
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు
- జిల్లా మహాసభల సందర్భంగా ఎరుపెక్కిన చీరాల పట్టణం

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్రంలో ఫ్యాను స్విచ్ ఆపి, వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సిఐటియు బాపట్ల జిల్లా ప్రథమ మహాసభల సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ఎర్రజెండాలతో కార్మికుల ప్రదర్శన జరిగింది. అనంతరం గడియార స్తంభం సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలైన వైసీపీ టీడీపీ జనసేన అధినేతలు ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై లక్షన్నర కుటుంబాలు బతుకుతుంటే దానిని ప్రైవేటీకరణ చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తోందని, దానిని వ్యతిరేకించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. 50 సంవత్సరాల క్రితం అనేక మంది ఆంధ్రులు త్యాగాలు, 65 మంది కమ్యూనిస్టు నేతలు రాజీనామా చేసి ఉక్కు పరిశ్రమను స్థాపించుకున్నారు అన్నారు. నేడు బిజెపి దానిని ప్రైవేటీకరణ పేరుతో అమ్మకాలు మొదలుపెట్టిందని అన్నారు. ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్, రాజధాని నిర్మాణం జీఎస్టీలో పన్నుల వాటా ఇవ్వడంలోనూ మోడీ ప్రభుత్వం మాట తప్పి ద్రోహం చేసిందన్నారు. ఇలాంటి రాష్ట్ర ప్రయోజనాలు ఏవి ప్రశ్నించకుండా బిజెపి సంక నాకే పని మూడు పార్టీలు చేస్తున్నాయని అన్నారు. మన పక్కనున్న తమిళనాడు రాష్ట్రం కేంద్రం నుంచి రావాల్సిన పొన్నుల వాటా ఇవ్వకుండా తమకు అన్యాయం చేస్తే ప్రధాని మోడీని రాష్ట్రంలో అడుగు పెట్టనివ్వ మని అక్కడి సీఎం స్టాలిన్ కేంద్ర ప్రభుత్వాన్ని సవాలు చేస్తుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మోడీ పక్కన సభల్లో పాల్గొంటూ బిజెపికి ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు రోజువారీ సమస్యలు పెద్దఎత్తున పెరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మాటలు చెబుతూ కాలం గడుపుతోందని పేర్కొన్నారు. కార్మికులు చైతన్యవంతం కాకుండా వారి మధ్య మతాల పేరుతో చిచ్చులు పెడుతున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరే కార్మికుల మీద రాష్ట్రంలో కనిపించని ఎమర్జెన్సీ విధించారన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని, ఆ మేరకు కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని, కనీస వేతనం 26,000 ప్రతి కార్మికుడికు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆకలితో కార్మికులు అల్లాడిపోతున్నారని, ఆకలి సూచీలో నూట ఏడో స్థానంలో భారతదేశం ఉండటం సిగ్గుచేటు అని అన్నారు. మోడీ దేశంలోని ప్రజల కోసం కాకుండా కార్పొరేట్ శక్తులు అయిన ఆదాని, అంబానీల కొరకు పనిచేస్తున్నాడని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ కార్మిక వర్గానికి ద్రోహం చేస్తోందని విమర్శించారు. లక్షల కుటుంబాలకు ఉపాధి చూపిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తామని బిజెపి చెప్పడాన్ని రాష్ట్రంలోని మూడు పార్టీలు ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు ఏమీ లేకుండా మోసం చేస్తున్నారని అన్నారు. సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్ అధ్యక్షత వహించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుంచి గడియార స్తంభం సెంటర్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే చంద్రబాబుకు పట్టిన గతే వైసీపీకి పడుతోందని, ఈ పాటికే కార్మికులందరూ ఫ్యాను స్విచ్ ఆపటానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఎర్రజెండాలతో సాగిన ప్రదర్శన ప్రజలను ఆకర్షించింది. సభలో సిఐటియు రాష్ట్ర నాయకురాలు కే సుబ్బారావమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, సిఐటియు చీరాల అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు ఎం వసంతరావు, ఎల్ఐసి యూనియన్ జిల్లా నాయకులు ఆర్‌విఎస్ రామిరెడ్డి, అంగన్‌వాడీ నాయకురాలు ఎలిజబెత్ రేఖ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు విద్యార్థిని ఎంపిక

తేజశ్రీమణి

ప్రజాశక్తి-భట్టిప్రోలు: ఇటీవల గుంటూరులో జరిగిన అండర్-14 తైక్వాండో పోటీలలో భట్టిప్రోలు సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని గూడవల్లి తేజశ్రీమణి ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు తెలిపారు. పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని తేజశ్రీమణిని పాఠశాల అడ్మినిస్ట్రేటర్ వి భారతి, ఉపాధ్యాయులు అభినందించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ఐలవరంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామంలో శుక్రవారం టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, రైతులు, కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. మూడేళ్లుగా నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు పెరిగిపోయి కార్మికులకు సరైన ఉపాధి లేక అల్లాడుతున్నారని నాగరాజు పేర్కొన్నారు. ప్రజలు గమనించి వైసిపిని ఇంటికి సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీపాల ప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు, అనగాని ఏడుకొండలు పాల్గొన్నారు.

మిరప సాగును పరిశీలిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

మిరప రైతులను ఆదుకోవాలి: నరేంద్రవర్మ

ప్రజాశక్తి-కర్లపాలెం: మాండూస్ తుఫాను కారణంగా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెంలో దెబ్బతిన్న మిరప పైరులను తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు. నష్టపోయిన రైతుల వద్ద నుంచి వివరాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా బాపట్ల నియోజకవర్గంలో మిరప చెట్లు నెలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ఇంతవరకు ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు గాని, వ్యవసాయ శాఖ అధికారులు గాని, ఈ వైసీపీ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులు గాని ఇంతవరకు వచ్చి వారిని పలకరించకపోవడం బాధాకరమని అన్నారు. చేలలో నీళ్లు నిలిచి పోవడం వలన వేర్లు కుళ్లిపోయి మిరప రైతులు ఎకరాకు దాదాపు 40 నుంచి 45 వేల రూపాయల వరకు నష్టపోయారు. వరి పంట ధాన్యం కూడా ఓదెల మీద ఉండి నీటమునిగి పూర్తిగా తడిసిపోయింది. రైతులకు న్యాయం జరిగే వరకు వారి తరపున తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతులకు తగు నష్టపరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, రైతులు మునిపల్లె చిన్న, నారాల బ్రహ్మయ్య, పిన్నిబోయిన నాగరాజు, ఏసుదాసు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అన్నదాతలకు ఆదరణ కరువు

తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలి: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా/చిన్నగంజాం/యద్దనపూడి

వైసిపి పాలనలో అన్నదాతలకు ఆదరణ కరువైందని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. శుక్రవారం నియోజకవర్గంలోని యద్దనపూడి, చిన్నగంజాం మండలాల్లో మాండస్ తుఫాను ప్రభావంతో వర్షాల కారణంగా దెబ్బతిన్న మిరప పొగాకు మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదాతలు తమ గోడును ఎమ్మెల్యే ఏలూరికి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసిపి మూడున్నరేళ్ళ పాలనలో అన్నదాతకు ఒరిగిందేమీ లేదన్నారు. మాండస్ తుఫాను కారణంగా జిల్లాలో వరి, పత్తి, మిరప, పొగాకు, మినుము, వాణిజ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. భూమిని నమ్ముకున్న రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని తుఫాను ప్రభావంతో పంటలన్నీ నీట మునిగి రైతన్నలు కోలుకోలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను పరిశీలించే తీరిక వైసిపి ఎమ్మెల్యేలకు మంత్రులకు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలిచేందుకు ముందుకు రావాలన్నారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం తుఫాన్ల సమయంలో పంట నష్టపరిహారానికి నమోదు చేసుకోవడానికే పరిమితమైందని, నష్టపరిహారాన్ని రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, రైతుల ఖాతాలో నగదు జమ చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం యంత్రాంగం పటిష్టంగా పంట నష్టం సమగ్ర సర్వే నిర్వహించి అన్నదాతలను ఆదుకోవాలని అన్నారు. మాండస్ తుఫాన్ దాటికి నష్టపోయిన రైతులకు నూరు శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు అందించాలన్నారు. పంట నష్టం అంచనాలు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కోట్లాది రూపాయలతో రైతన్నలకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పారని.. ఏమైందని ప్రశ్నించారు. రైతులకు మద్దతు ధర కూడా అందించలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని, రైతులను వ్యవసాయానికి దూరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎద్దేవా చేశారు. అన్నదాతలు నేలను బట్టి విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలతోనే పంటలు సమృద్ధిగా పండుతాయని అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.

పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

భరోసా కేంద్రాలా? బోగస్ కేంద్రాలా?: గొట్టిపాటి

ప్రజాశక్తి-మేదరమెట్ల

రైతు భరోసా కేంద్రాలు బోగస్ కేంద్రాలుగా మారాయని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మాండూస్ తుఫానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతులకు పార్టీలను అంటగడుతూ అన్యాయం చేస్తోందని ఆయన విమర్శించారు. శుక్రవారం మండలంలోని బొల్లవరప్పాడు, పమిడిపాడు, రావినూతల గ్రామాలలో రైతులతో కలిసి పొగాకు, శనగ పంటలను పరిశీలించారు.

పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాలు బోగస్ కేంద్రాలయ్యాయని విమర్శించారు. వాటివల్ల రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదని అన్నారు. మూడున్నరేళ్లుగా ఒక్క పంటా రైతు చేతికి రాలేదన్నారు. వాణిజ్య, ఉద్యానవన, వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వైసిపి ప్రజాప్రతినిధులు, అధికారులకు రైతుల వద్దకు వెళ్లే తీరిక లేకుండా పోయిందా అని ప్రశ్నించారు. ధరల స్థిరీకరణనిధితో ఎంతమంది రైతులను ఆదుకున్నారో చెప్పాలని నిలదీశారు. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల కారణంగా శనగ, పత్తి, మిరప, పంటలు చేతికివచ్చే పరిస్థితి లేదని అన్నారు. వ్యవసాయ అధికారులు పంట నమోదు చేపట్టలేదని, రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్తే సమాధానం చెప్పేవారే లేరని పేర్కొన్నారు. నష్టపరిహారం అందితేనే మనుగడ సాధ్యమని, ఇవ్వకుంటే ఆత్మహత్యలే దిక్కంటూ పలువురు రైతులు ఎమ్మెల్యే వద్ద వాపోయారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షులు జయకృష్ణ, గురు బాబు, రైతులు పాల్గొన్నారు.

రియల్టర్ల గుండెల్లో గుబులు

- అనధికార లేఅవుట్ల హద్దురాళ్లు తొలగింపు

- కూటమి కట్టిన వ్యాపారులు

అక్రమ వెంచర్లలో హద్దురాళ్లు తొలగిస్తున్న అధికారులు

సమావేశం నిర్వహిస్తున్న రియల్టర్లు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గంలో రియల్ దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతుంది. అసైన్‌మెంట్, ప్రభుత్వ,గ్రామకంఠం భూములను ఆక్రమించి మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న చందంగా అక్రమార్జన కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. దీంతో అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా అక్రమ లేఅవుట్లు పుట్టుకొస్తున్నాయి. సెటిల్‌మెంట్ భూముల్లో అన్ని అనుమతులు తీసుకుని వేసే వెంచర్లు ఒకటో రెండో కాగా అనుమతులు లేకుండా అక్రమగా వేసే వెంచర్లు అధికంగా ఉంటున్నాయి.

రియల్టర్ల గుండెల్లో గుబులు పుట్టించిన రెవెన్యూ అధికారులు

అక్రమ వెంచర్లలో ఒక్క రాయి అయినా పీకగలరా అంటూ ఓ పతిపక్ష నాయకుడి పేరుతో సామాజిక మాధ్యంలో ప్రచారమైంది. జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందటంతో రెవెన్యూ,మున్సిపల్ శాఖ అప్రమత్తమై అక్రమ వెంచర్లపై ప్రతాపం చూపేలా చర్యలు చేపట్టారు. అసైన్డ్, చుక్కలు, గ్రామకంఠం, దేవాదాయ భూములు, అనుమతులులేని సెటిల్‌మెంట్ మరియు ప్రభుత్వ నిషేదిత భూములలో వేసిన లేఅవుట్లను హద్దురాళు, బోర్డుల తొలగింపునకు చర్యలు చేపట్టారు.

కూటమి కట్టిన వ్యాపారులు

రెవిన్యూ,మున్సిపల్ యంత్రాంగం అక్రమ లేఅవుట్‌లపై కొరఢా రుళిపించటంతో కుదేలైన రియల్టర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని కూటమి కట్టారు. రియల్టర్లు తమ స్వలాభం కోసం గతంలో వాళ్లల్లో వాళ్లే కిడ్నాప్‌కు పాల్పడారు.ప్రస్తుతం అధికారులదాడులను తట్టుకోలేక ఎలా తిప్పికొట్టాలో అర్థకాక సతమతమవుతూ పరిష్కారం కోసం కూటమి కట్టడం కొసమెరుపు.

అధికారులతో వాగ్వాదం

ఓప్రక్క అధికారులు, మరో ప్రక్క ప్రతిపక్షం దాడి, ఎమ్మెల్యే నుంచి స్పందన కనిపించకపోవటంతో ఆవేదనకు గురైన రియల్టర్లు అధికారులపై వాగ్వాదానికి దిగుతున్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన కొన్ని లేఅవుట్లలోని హద్దు రాళ్లే తొలగించారని, అన్ని లే అవుట్ల హద్దు రాళ్లు తొలగించాలని అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు. వ్యాపారులు అధికారులతో వాగ్వాదానికి దిగడం చర్చగా మారింది.

టిడిపికి ప్రజాదరణ పెరుతుగుతోంది : ఉగ్ర

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి : రోజురోజూకు టిడిపికి ప్రజాదరణ పెరుగుతుందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో పామూరు, సిఎస్‌పురం మండలాల టిడిపి నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థపాలనపై విసుగుచెందిన ప్రజలు దాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ప్రజాసంక్షేమం ,ప్రజాసమస్యల పరిష్కారానికి టిడిపి కృషిచేస్తుందని తెలిపారు. టిడిపి నాయకులు ప్రజాక్షేత్రంలో నిలిచి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు సమావేశంలో పామూరు,సిఎస్‌పురం మండలాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : సిఐ

మార్కాపురం : ర్యాగింగ్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సిఐ ఎం.భీమానాయక్ తెలిపారు. స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు ప్పాలడే వారిపట్ల కఠిన చట్టాలు అమలు చేస్తామని హెచ్చరించారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు కృషి చేయాలన్నారు. చదువుకునే వయసులో ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకోవద్దన్నారు. జీవితం విలువైనదని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కాపురం రూరల్ ఎస్ఐ సుమన్, ఆ కళాశాల ఛైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటాం

ఉత్తర అమెరికా తెలుగు సమితి

విద్యార్థులతో నాటా బృందం

ప్రజాశక్తి -శింగరాయకొండ

ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటామని ఉత్తర అమెరికా తెలుగు సమితి నాటాసేవ డేస్- 2022 వైఎస్. రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ప్రకటిం చింది. మండల పరిధిలోని పాకల జిల్లా పరిషత్ హై స్కూల్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలోని గదులను పరిశీలించారు. తొలుత పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి హరిబాబు ఆధ్వర్యంలో నాటా బందానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాటా బృంద సభ్యులు మాట్లాడుతూ తాము గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరిగి ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ఉద్యోగాలతో అమెరికాలో స్థిరపడ్డామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందదన్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పాకల హైస్కూల్‌ను తీర్చిదిద్దారని డాక్టర్ బి. హరిబాబును సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నాటా బందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాటా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆళ్ల రామిరెడ్డి, గంధ్ర నారాయణరెడ్డి ,రాధాకష్ణ, కలువాయి వెంకట్రామిరెడ్డి, శనివారపు పార్థసారథి, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, విశ్రాంత ఎంఇఓ కోటపాటి నారాయణ , సుబ్బారెడ్డి, న్యాయవాది బక్కమంతల వెంకటేశ్వర్లు , బల్లెల కష్ణారెడ్డి, కొల్లూరు వెంకయ్య, పాఠశాల కమిటీ ఛైర్మన్ మాధవరావు,విజయానంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

పంటలు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తపట్నం

తుఫాన్ కారణంగా వరి, మిర్చి, పొగాకు, శనగ పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సూరిని స్వామిరెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అల్లూరు, ఈతముక్కల, సంకువాని గుంట, కొత్తపట్నం గ్రామాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను సిపిఎం బృందం పరి శీలించింది. ఈ సందర్భంగా స్వామిరెడ్డి మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు ఎకరానికి రూ.20 నుంచి రూ.30 వేల వరకూ పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. వర్షంతో పంటలు పూర్తి దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులకు రూ.25వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.కృష్ణ, దశరథ, కె. కోటేశ్వరరావు, టి. రమణయ్య, కె.శ్రీను పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** సిద్ధవరం గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న బొబ్బర్లు పంటను తహాశీల్దారు ప్రసాద్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు బాలఅంకయ్య మాట్లాడుతూ తాను ఖరీఫ్‌లో సాగు చేసిన బొబ్బర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, కోత కోసే పరిస్థితి కూడా లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇమ్మానుయేలు, ఎంపిటిసి మీరావలి, ఎఒ కె.ప్రసన్నరంగలక్ష్మి, విఆర్ఒ భూదాల కుమార్, రైతులు పాల్గొన్నారు. **పొన్నలూరు :** మండల పరిధిలోని ముత్రాసుపాలెం, రావలకొల్లు గ్రామాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పొగాకు, శనగ, మినుము పంటలను పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ మాదాసు వెంకయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. **జరుగుమల్లి :** మండల పరిధిలోని ఎడ్లూరిపాడు గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న శనగ పంటను తహాశీల్దారు నయీమ్ అహమ్మద్, ఎఒ పి.యుగంధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పంట నష్ట పరిహారం జాబితా తయారీ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ పంట దెబ్బ తిన్న ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ఎఒ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ పంట నష్ట జాబితా తయారు చేశాక గ్రామ సభ నిర్వహించి రైతుల పేర్లు చదివి వినిపించాలన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** తుఫాన్ కారణంగా మండల పరిధిలోని బి. మాచవరం గ్రామంలో దెబ్బతిన్న శనగ, మినుము, బొబ్బరు తదితర మండల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ రవికుమార్ ఆర్ డబ్ల్యుఎస్ ఎఒ వాలిబాబు, ఎపిఒ వాసంతి, విద్యుత్ ఎఒ నాగేంద్రరెడ్డి, విఆర్ఒ హనుమంతరావు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచి శైలజ, ఎంపిటిసి సుబ్బారావు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** తుఫాన్ కారణంగా నాగులుప్పల పాడు, మాచవరం, రాపర్ల గ్రామాలలో దెబ్బతిన్న పంటలను ఎఒ వెంటారావు , ఏరువాక ఒంగోలు శాస్త్రవేత్త రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ పంటలను కాపాడుకొనేందుకు రైతులకు సూచనలు, సలహాలు చేశారు. పంట నష్ట పోయిన రైతుల తుది జాబితా ఈ నెల 21 లోపు తయారు చేస్తామని తెలిపారు. శనగ పంట నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై విత్తనాలు అందజేస్తామని తెలిపారు. **కొండపి :** తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పొగాకు పంటను సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, డార్టర్ కె. కళ్యాణి, డాక్టర్ గంగాధర్, పొగాకు బోర్డు గుంటూరు మేనేజర్ బి.మారన్న, వేలం నిర్వహణాదికారి జె.సురేఖ, కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

ప్రతి విద్యార్థీ శాస్త్రీయ ఆలోచన కలిగి ఉండాలి : డిఇఒ

మాట్లాడుతున్న డిఇఒ విజయభాస్కర్

ప్రజాశక్తి- కొత్తపట్నం

ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచనలు కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ తెలిపారు. కొత్తపట్నం బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ హైస్కూల్‌లో సైన్సు విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు మొత్త 37 వైజ్ఞానిక ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రదర్శనలకు న్యాయ నిర్ణయాలుగా సుజాత, కిరణ్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థులు చెప్పినది చెప్పినట్లుగా గుడ్డిగా నమ్మకుండా శాస్త్రీయ బద్ధంగా ఉన్నది నమ్మాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుజాత, . డిప్యూటీ డిఇఒ రోజా రమణి, మండల స్పెషల్ ఆఫీసర్ అర్చన, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పాలేటి సుబ్బారావు, ఎంఇఒ అజయ్ బాబు, జిల్లా అగ్రికల్చర్ అడ్వైస్ రిపోర్ట్ ఛైర్మన్ ఆల్లా రవీంద్రారెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ రమేష్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఒ అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిపాడు : స్థానిక కడియాలయానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రదర్శనను ప్రిన్సిపల్ టి. వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంకేతిక విజ్ఞానం పొందాల న్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలు ప్రధానోపాధ్యాయులు డి. గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీమకుర్తి : చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ రవి ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిసన్ జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జడ్‌పిటిసి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజానికి మంచి శాస్త్రవేత్తలు అవసరమని తెలిపారు. విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. చదువుతోపాటు ,ఆటలు,క్రీడలు అవసరమన్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులకు జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్, చీమకుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చలువాది బదరీ నారాయణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఓబులు,ఉపాధ్యాయులు డేగా ఆంజనేయులు, వీరభద్రరావు,లక్ష్మి నారాయణ, సుబ్రహ్మణ్యం,అహమ్మద్ పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

మార్కాపురం : మార్కాపురం అటవీశాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన సూపర్‌వైజర్ పోస్టు నియామకానికి దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మార్కాపురం డిఎఫ్‌ఓ విఘ్నేష్ అప్పావ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేకుంటే మార్కాపురంలోని ఫారెస్ట్ రేంజి ఆఫీసులో దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 24లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 18న ఉదయం 11 గంటలకు మార్కాపురం ప్రాజెక్టు టైగర్ ఉప సంచాలకులు వారి కార్యాలయంలో ఆఫ్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత పరీక్ష డిస్క్రిప్టివ్ పద్ధతిలో ఉంటుందన్నారు. అనంతరం కంప్యూటర్, పర్సనాలిటీ పరీక్ష ఉంటుందన్నారు. ఏదైనా బ్యాచిలర్ లేదా మాస్టర్స్ డిగ్రీ ఎంబిఎ మరియు పబ్లిక్ రిలేషన్స్ మరియు మాస్ కమ్యూనికేషన్స్ గ్రాడ్యుయేట్లకు, తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో పట్టు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపికైన వారికి నెలసరి వేతనం రూ. 24,994 ఉంటుందన్నారు. వివరాల కోసం ఉప క్షేత్రాధికారి 6303997123, ఎఫ్‌బిఒ 9866904600 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

తాగునీటి సమస్య పరిశీలన

త్రిపురాంతకం : మండలపరిధిలోని రామసముద్రం, మిట్టపాలెం, దువ్వలి, లేల్లపల్లి, గ్రామాలల్లో తాగునీటి సమస్యను ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్ అలీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే గ్రామాలల్లో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. త్రిపురాంతకం, రామసముద్రం, మిట్టపాలెం, గ్రామాలకు పైపు లైను ఏర్పాటు చేసి, మార్చి నాటికి నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విశ్వనాథపురంలో సంపు నిర్మించి లేల్లపల్లి, దువ్వలి గ్రామాలకు పాత పైపు లైను ద్వారా నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇఇ రామకష్ణ, ఎఇ హనుమంత బాబు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు శిక్షణ

పెద్దారవీడు : పెద్దారవీడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు కంటి, చెవి, ముక్కు, గొంతు వ్యాధులపై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డిపి.హరినాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త తమ తమ గ్రామాలలో ఐదు రోజులపాటు శిక్షణలో నేర్చు అంశాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గిద్దలూరు గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులో నివాసముంటున్న అల్లం జ్యోతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయం గురించి తెలుసుకున్న రాచర్ల మండలం చినగానిపల్లె గ్రామానికి చెందిన చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ శుక్రవారం జ్యోతి నివాసానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన మాగులూరి శ్రీకాంత్‌కు అల్లం జ్యోతి కుమారుడు రిత్విక్ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్‌రెడ్డి, ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ యోగా టీచర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎంపిపి

తర్లుపాడు : జగనన్న కాలనీల లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తిచేసుకోవాలని ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి తెలిపారు. స్థానిక సచివాలయం వద్ద హౌసింగ్ ఎఇ నిర్మలబాబు ఆధ్వర్యంలో జగనన్న కాలనీ లబ్ధిదారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేసుకుంటే ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పల్లెపోగు వరాలు, తహశీల్దారు బి.శ్రీనివాసులు, ఎంపిడిఒ ఎస్.నరసింహులు, ఎపిఎం డి.పిచ్చయ్య, పంచాయతీరాజ్ ఎఇ డి.శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ డి.జ్యోతిసజన తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుడు

మల్లెల కొండయ్యకు మాతృవియోగం

నివాళులర్పించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం పెరిదేపి గ్రామానికి సిపిఎం నాయకుడు మల్లెల కొండయ్యకు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి రామాంజమ్మ శుక్రవారం మృతి చెందారు. సిపిఎం జిల్లాకార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య తదితరులు రామాంజమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రామాంజమ్మ భర్త మల్లెల కొండయ్య ముప్పరాజు శేషయ్య సహచరుడి వివిధ పోరాటాల్లో పనిచేసినట్లు తెలిపారు. కొండయ్యకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారన్నారు. పెద్ద కుమారుడు మల్లెల కొండయ్య సిపిఎం మండల కమిటీ సభ్యుడి,

నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

పెరిదేపి గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారన్నారు. వారి కుటుంబం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల్లో భూమిక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. పేదలకు కూలి, ఇంటి స్థలాల కోసం పోరాటాలు నిర్వహించి విజయం సాధించినట్లు తెలిపారు. గ్రామంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి వారి వృంతు కృషి చేసినట్లు తెలిపారు. నేటికీ సిపిఎం తరపున పనిచేస్తూ కార్మిక, కర్షకుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసులు, కొండపి మండల కార్యదర్శి కెజి. మస్తాన్, నిరసన వెంకటేశ్వర్లు, ఏజెండ్ల సింగయ్య, తాలూరి ప్రభుదాసు, తాళ్లూరి బ్రహ్మయ్య, లక్కిపోగు పెద్ద లక్ష్మయ్య, మల్లెల రమేష్, ఆశీర్వాదం, మాబుసుబాన్, మల్లెల పెంచెతురు, అంగలకుర్తి చిన్నబ్రహ్మయ్య, మల్లెల చిన్నపేతురు, సంపూర్ణ, దావీదు, జక్రయ్య, జాంబులు, సూరిబాబు, పెరిదేపి గ్రామ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు దోర్నాల విద్యార్థులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్, యోగ, చదరంగం ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సలాం, ఫిజికల్ డైరెక్టర్లు పి. రామా నాయక్, ఎస్.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎం. మైత్రీ, (బ్యాడ్మింటన్), కె.ఆకాశ రెడ్డి, ఎం.మహేష్ (యోగా), జె.శ్యాం బాబు (స్టాండ్ బై) (చెస్), పి.తస్లీమ్ (స్టాండ్ బై) బ్యాడ్మింటన్ అండర్–14, 17 క్యాటగిరి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అభినందనల వెల్లువ..

జిల్లా స్థాయి పోటీల్లో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మైత్రీ, తస్లీమ్, ఆకాశరెడ్డి, మహేష్, శ్యాంబాబు, వారికి శిక్షణ ఇచ్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ సుబ్రహ్మణ్యం రామా నాయక్‌ని, యోగా మాస్టర్‌మహేశ్వర్‌రెడ్డికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సలాం, ఆయూబ్, ఉపాధ్యాయ బందం, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

17, 18 తేదీల్లో మాగుంట పర్యటన

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 17, 18 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈనెల 17న సాయంత్రం ఐదు గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. రాత్రి 7 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. ఈనెల 18న ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్త లకు అందుబాటులో ఉంటారు. ఉదయం 10 గంటలకు భాగ్యనగర్ 1వ లైన్‌లోని గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల, క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘం(కోల్ సొసైటీ) నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. 11.30 గంటలకు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

జెఎన్‌టియుకె ఖోఖో జట్టు ఎంపిక

టంగుటూరు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో జెఎన్‌టియుకె ఖోఖో జట్టు శుక్రవారం ఎంపిక చేశారు. 42 కళాశాలలకు చెందిన 150 మంది క్రీడాకారులు ఈ ఎంపికకు హాజరయ్యారు. జెఎన్‌టియుకె ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్యామ్ కుమార్ అధ్యక్షత వహించారు. జెఎన్‌టియుకె జట్టుకు 20 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ మూర్తి, ఎఒ రమణబాబు, స్టూడెంట్స్ డీన్ ఎఫైర్ వీరాంజనేయులు, కళాశాల పీడీ మధుబాబు, రాజు, రవి, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సీజనల్ హాస్టల్స్ తల్లిదండ్రులు వలసలు వెళ్లే విద్యార్థులకు వరమని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని మురారిపల్లి, అమానిగుడిపాడు, వాదంపల్లి గ్రామాలలో వలస విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్స్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తల్లిదండ్రుల వలసల కారణంగా విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం సీజనల్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, ఎంఇఒ ఆంజనేయులు, మురారిపల్లి సర్పంచి ఏకుల జయమ్మ ముసలారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు బాలామణి బాయి, పాఠశాల కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, హాస్టల్ నిర్వాహకులు నాసరయ్య, రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిఎస్‌ఎన్‌ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లి పంచాయతీ పరిధిలోని అల్లిపాలెం గిరిజన గూడెంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణం కోసం శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. గంజివారిపల్లి సర్పంచి దుగ్గెంపూడి సుబ్బారెడ్డి అల్లిపాలెం గిరిజన గూడెం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని చూపించారు. ఈ ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణం మూలంగా గిరిజన గూడేల్లో సైతం సెల్‌ఫోన్లు పని చేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరెడ్డి, గంజివారిపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీను, ఆర్ఒఎఫ్ఆర్ కో ఆర్డినేటర్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

యర్రగొండపాలెం : నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఎ ప్రాజెక్టు స్టేట్ లెవల్ ప్రాజెక్టు కమిటీ మెంబర్ డి.అంకన్న, నాగుల యర్రయ్య, డి.వెంకటేశం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిగా చెంచు గిరిజనులకు ఉపాధి పనులు లేవన్నారు. దీంతో పూట గడవడం కష్టంగా మారిందన్నారు. ఎప్పుడో 30 ఏళ్ల నాడు నిర్మించిన పక్కా గృహాలు నెర్రలిచ్చి పడిపోయాయన్నారు. పూరి గుడిసెల్లోనే తల దాచుకుంటున్నట్లు చెప్పారు. ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయలేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న ఐటిడిఎ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. చెంచు గిరిజనులు అధి సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలన్నారు.

స్వచ్ఛతకు అందరూ సహకరించాలి : వైస్ చైర్మన్

ప్రజాశక్తి-మార్కాపురం

క్లీన్ ఆంధ్రప్రదేశ్, క్లీన్ మార్కాపురం కార్యక్రమంలో భాగంగా స్థానిక 27వ వార్డులో శుక్రవారం ఇంటింటి నుంచి చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఆకుపచ్చ డబ్బాలో తడి చెత్త, నీలం రంగు డబ్బాలో పొడి చెత్త, ఎరుపు రంగు డబ్బాలో ప్రమాదకరమైన చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి ఇళ్లవద్దకు వచ్చిన పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలు, కాలువలు, పరిసర ప్రాంతాలలో చెత్త వేయడం వలన కాలువల్లో చెత్త పేరుకో పోయి మురుగు నీరు అక్కడే నిలుస్తోందని తెలిపారు. ఫలితంగా దోమలు ఉత్పత్తితో ప్రమాదకరమైన డెంగీ, మలేరియా వంటి జ్వరాలకు గురవుతుతున్నామన్నారు. ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో 27వ వార్డు కౌన్సిలర్ కశ్చెట్టి నగేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బిఎస్.గిరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ఇస్మాయిల్

ఫ్రైడే, డ్రైడేపై అవగాహన

నాగులుప్పలపాడు : ఫ్రైడే, డ్రైడే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని డిపిఒ జివి. నారాయణ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చేకూరపాడు శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే –డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఒ గ్రామంలో పర్యటించి ప్రజలకు ఫ్రైడే – డ్రైడే గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కుమారి, సర్పంచ్ కొమ్మినేని రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకూ'లో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు పాస్

రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో రామనాథం బాబు

అయినా ఇన్‌ఛార్జి పదవికి పొంచి ఉన్న గండం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గడప గడపకూ మన ప్రభుత్వంపై సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు. సమావేశంలో గడచిన రెండున్నర నెలల కాలంలో ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జుల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాల నివేదికను పార్టీ అధినేత వివరించారు. అందిన సమాచారం మేరకు పర్చూరు పార్టీ ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు రాష్ట్రంలో ద్వితీయస్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమం ప్రారంభం అయినప్పటి నుంచి క్రమం తప్పకుండా 'గడప గడపకూ' కార్యక్రమంలో పాల్గొంటున్న రామనాథం బాబు ఇప్పటివరకు నియోజకవర్గంలో 177 రోజులు పర్యటించారు. నియోజకవర్గం పెద్దది అయినా, గ్రామాల్లో ఇళ్లు దూరం దూరంగా ఉంటున్నా సాధ్యమైనంత మేర గృహాలను సందర్శించారు. మొదటి నుంచి రాష్టంలో మొదటి ఐదు స్థానాల్లో ఉంటు వచ్చిన రామనాథం బాబు శుక్రవారం నాటి సమావేశంలో రాష్టంలో ద్వితీయస్థానంలో నిలిచారు. అయినప్పటికీ పర్చూరు నుంచి పార్టీ ఇన్‌ఛార్జీగా రామనాథం బాబును తొలగిస్తున్నారని తెలియడంతో

సమీక్షా సమావేశంలో రామనాథం బాబు, కృష్ణచైతన్య

పలువురు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు ఈ విషయంపై తర్జనభర్జన పడినట్లు తెలిసింది. పార్టీ అధినేత జగన్ చెప్పిన విధానం ప్రకారం చూస్తే 'గడప గడపకూ' కార్యక్రమంలో గృహాల సందర్శన, సంక్షేమ కార్యక్రమాల గురించిన ప్రచారంలో ముందంజలో ఉన్నవారికి రానున్న ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఇస్తారు. ఇలా చూస్తే రామనాథం బాబుకు బాపట్ల జిల్లాలో ముందుగా టిక్కెట్ ఖరారు అవ్వాలి. కాని టిక్కెట్ కాదు కదా ఉన్న పార్టీ ఇన్‌ఛార్జి పదవినే గండంలో పడింది. ఇక్కడ కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి ఇన్‌ఛార్జి పదవి ఇచ్చి అనంతరం పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలపాలని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పర్చూరు వెళ్లేందుకు సన్నద్ధం అయ్యారు. పార్టీ అధినేత జగన్ నుంచి ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. ఇలా గడప గడపకూ కార్యక్రమం అమలులో ఉత్తమంగా నిలచిన రామనాథం బాబు పరిస్థితి ఇలా ఉంటే తాము కాళ్ళరిగేలా గడప గడప తిరిగినా తమ రాజకీయ భవిష్యత్ ఏమిటనే అంతర్మథంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు తర్జనభర్జన పడినట్లు తెలుస్తోంది. కాగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బాపట్ల జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిసింది.

సచివాలయాల వారీగా త్రిసభ్య కమిటీలు

నాయకత్వం వహించే సామర్థ్యం ఉన్న కార్యకర్తలను సచివాలయ కన్వీనర్లుగా నియమించాలని గడప గడపకూ సమీక్షలో భాగంగా పార్టీ అధినేత జగన్ చెప్పారు. ఆ తర్వాత గృహ సారథుల నియామకం జరపాలని, ప్రతి 50 ఇళ్లకు ఇద్దరు చొప్పున నియమించాలని చెప్పారు. సచివాలయాల కన్వీనర్లుగా మీ ఇష్టం వచ్చిన వారిని నియమించుకోవచ్చునని, అయితే వారు సమర్థులై ఉండాలని, వారికి తప్పనిసరిగా స్మార్ట్‌ఫోన్ ఉండి తీరాలని పేర్కొన్నారు. అయితే ఎక్కడా వలంటీర్లు గృహసారథులుగా ఉండకూడదని జగన్ చెప్పారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్దేశించిన విధంగా జరగాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కనీసం రెండు రోజులు, రోజుకు కనీసం 6 గంటల పాటు తిరగాలనని పేర్కొన్నారు. అలా తిరగని ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు మరోసారి ఆయా సచివాలయాలు సందర్శించాలి. ప్రతి ఇంటికి వెళ్లాలి. ప్రతి ఇంట్లో కనిసం 5 నిమిషాలు గడిపి, వారికి ప్రభుత్వం వల్ల కలిగిన ప్రయోజనాలు వివరించాలని జగన్ దిశానిర్ధేశం చేశారు.

ప్రభుత్వ విధానాలతో కార్మికులకు ఇబ్బందులు

ప్రజాశక్తి-కర్లపాలెం

మాట్లాడుతున్న జంగం శామ్యూల్

చీరాల పట్టణంలో శుక్ర, శనివారాల్లో జరుగుతున్న సిఐటియు మహాసభను జయ ప్రదం చేయాలని సిఐటియు కర్లపాలెం మండల ప్రధాన కార్యదర్శి జంగం శామ్యూల్ పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక విధానాల వల్ల ఉద్యోగులు కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఎన్నికల ముందు ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని మేనిఫెస్టోలో కూడా పెట్టామని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకపోగా విడతల వారీగా కాంట్రాక్టు ఉద్యోగులను తొలగిస్తున్నారని అన్నారు. ఉద్యోగ కార్మిక అసంఘటిత రంగ సమస్యలపై సిఐటియు భవిష్యత్తులో పెద్దఎత్తున పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు వై వెంకటేశ్వరరెడ్డి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు

పేరాల హైస్కూల్ ప్రదర్శన ఎంపిక

ప్రజాశక్తి-చీరాల

జనవరిలో జిల్లాలో జరిగే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకి పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాల ప్రదర్శన ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు బి సాల్మన్ రాజు పేర్కొన్నారు. ఆహారంలో కల్తీని గుర్తించు అనే అంశంపై పేరాల హైస్కూల్ విద్యార్థినులు షేక్ కరీమున్నీసా, అన్నీస్‌లు రూపొందించిన ప్రదర్శన పలువురి ప్రశంసలు పొంది జిల్లా స్థాయికి ఎంపికయినట్లు సాల్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప విద్యాధికారి అత్తోట కిరణ్ కుమార్, ఎంఈవో డి నాగేశ్వరరావు మెమెంటో, బహుమతులతో సత్కరించారు. గైడ్ ఉపాధ్యాయులు పవని భాను చంద్ర, యన్నం యల్లమందేశ్వరరావులను అభినందించారు.

విద్యార్థులను సత్కరిస్తున్న ఎంఈఓ

సస్యరక్షణ చర్యలు పాటించాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

తుఫానుకు దెబ్బతిన్న పంటలను కాపాడుకునేందుకు మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పర్చూరు సహాయ వ్యవసాయ సం చాలకులు ఎన్ మోహనరావు సూ చించారు. ఇంకొల్లు మండలం లోని నాగండ్ల, పావు లూరు, ఇంకొల్లు గ్రామాల్లోని మిరప, మొక్కజొన్న, మినుము పైర్లను పరిశీలించారు. మొక్కజొన్నలో వర్షాలకు ఆకు మచ్చ, పురుగు ఉధృతి పెరిగిందన్నారు. 13:0:45 లేదా యూరియాను 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచకారీ చేయాలన్నారు. మొక్కల మొదలులో సిఓసి పోయాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి పి వేణుగోపాల్ మాట్లాడుతూ రబీలో ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని రైతులను కోరారు. ఆయన వెంట విఏఏలు, రైతులు ఉన్నారు.

ఇంధన వనరులను పొదుపు చేసుకోవాలి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

జాతీయ ఇంధన పొదుపు వారోత్స వాలను జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలి పారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల గోడ పత్రాలను శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన వనరులను పొదుపు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఇంధన వనరులను భావితరాలకు అందిం చాలని కోరారు. ఎల్ఈడి బల్బుల వాడకంతో పర్యావరణాన్ని పరిరక్షిం చుకో వాలని, ఇందుకోసం ప్రజలు ముందుకు రావాలని అన్నారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ స్టార్లు ఉన్న గృహోపకరణాలను మాత్రమే వాడాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 20వ తేదీ వరకు వారోత్సవాలు జిల్లాలో కొనసాగుతాయని తెలిపారు. విద్యుత్ ఆదాతో వనరులను సంరక్షించుకోవచ్చన్నారు. వారోత్స వాల్లో భాగంగా బాపట్ల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంధన వనరులపై వక్తృత్వ పోటీలు జరిగాయని, విజేతలకు బహుమ తులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇన్‌ఛార్జి ఎస్ఈ ఆంజ నేయులు, ఏఈలు శ్రీనివాసులు, కోటేశ్వరరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మేదరమెట్ల

పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు కోడ్‌ల ద్వారా కార్మికుల గొంతు నులిమేందుకు సిద్ధమైందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మోంద్రు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మెదరమెట్లలోని యుటిఎఫ్ కార్యాలయంలో సిఐటియు మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో కార్మిక హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎంపిక జరిగింది. కమిటీ కన్వీనర్‌గా ఎం వీరాంజనేయులు, కో కన్వీనర్‌గా వై రవీంద్ర లతోపాటు ఆరుగురు సభ్యులతో నూతన కమిటీ ఏర్పడింది.

రబీ ఈ క్రాప్ నమోదు ప్రారంభం

ప్రజాశక్తి-పంగులూరు

రబీ 2022-23 కాలానికి సంబంధించి రైతులు సాగుచేసిన వివిధ పంటలను నమోదు చేసే ఈక్రాప్ నమోదు ప్రక్రియను ప్రారంభించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంగులూరు మండలంలోని రైతాంగం వారు వేసిన పంటల వివరాలను రైతు భరోసా కేంద్రాల దగ్గరకు వచ్చి అక్కడ ఉండే గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లను కలిసి చెప్పాలని పేర్కొన్నారు. శనగ పంట వేసి తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీపై ఎకరాకు 25 కేజీలు చొప్పున జేజి-11 రకం శనగ విత్తనాలు సరఫరా చేస్తున్నామని ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. శనగ పంట వేసి నష్టపోయి మరల శనగ పంట వేయాలనుకునే రైతులు వారి వివరాలను వెంటనే రైతు భరోసా కేంద్రాల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.

శంకుస్థాపన చేస్తున్న మోపిదేవి వెంకటరమణారావు

లూథరన్ చర్చికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నగరం

మండల పరిధిలోని పమిడిమర్రు గ్రామ పంచాయతీ తూర్పు హరిజనవాడలో క్రీస్తు లూథరన్ చర్చి పునర్నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘస్తులందరూ కలిసి ఇటువంటి క్రీస్తు దేవాలయాలను నిర్మించుకోవడం శుభప్రదం అని అన్నారు. ఈ చర్చి నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో జడ్పిటిసి నాగమణి, ఈదుపల్లి గ్రామ సర్పంచ్ పవన్ కుమార్, వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి యారం వనజ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

వైద్యులు పనితీరు మార్చుకోవాలి: ఎంపీపీ యారం వనజ

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కర్లపాలెం ఎంపీపీ యారం వనజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వైద్యులు సుహానా బేగం పనితీరుపై మండిపడ్డారు. జనరల్ బాడీ మీటింగ్‌కు ఎందుకు హాజరు కావడం లేదు..? ఇంతవరకు ఆసుపత్రి కమిటీ ఎందుకు వేయలేదు అని ఆమె ప్రశ్నించారు. ఈ మండలంలో పనిచేయడం మీకు ఇష్టం లేకపోతే వేరే మండలం చూసుకోవాలని, అంతేగాని ఇక్కడ ప్రజలతో ఆడుకోవద్దని మండిపడ్డారు. ఇప్పటికైనా పనితీరు మార్చుకోకపోతే సహించేది లేదని చెప్పారు. తదనంతరం అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బందితో సమావేశం ఏర్పరిచి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎలీషా బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి పాల్గొన్నారు

తుపానుకు దెబ్బతిన్న పంటలను నమోదు చేయాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

తుఫాను ధాటికి పంట నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసి ప్రభుత్వపరంగా రావాల్సిన పరిహారాన్ని రైతులకు అందించాలని రైతు సంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. వ్యవసాయా ధికారులు నష్టం పెద్దగా లేదని, ఎండలకు పంటలు కోలుకుంటాయని రైతులను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండలు వచ్చే కొద్ది మిర్చి, పొగాకు మొక్కలు వడలిపోతున్న సంగతిని రామకోటేశ్వరరావు గుర్తు చేశారు. శనగ పంట నష్టం ఇప్పుడే కనపడకపోయినా తేమ ఎక్కువగా ఉన్నందున కలుపు ఎక్కువగా వస్తుందని, పైరు కూడా బాగా ఎదగలేని పరిస్థితి ఉందని అన్నారు. మండలంలో వ్యవసాయాధికారులు పర్యటించి రైతులతో చర్చించి వాస్తవంగా పంట నష్టం నమోదు చేయాలని కోరారు. గతంలో కూడా తప్పుడు నివేదికల వలన రైతులు నష్టపోయారని రామకోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.

20న దరిశికి సిఎం జగన్ రాక

ప్రజాశక్తి-దరిశి

ఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దరిశికి రానున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్ది శెట్టి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వేణుగోపాల్ కుమారుడు రాజీవ్-రోహితల వివాహ రిసెప్షన్ వేడుక దరిశిలో తన క్యాంపు కార్యాలయం వద్ద జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాను న్నట్లు తెలిపారు. అంతకు ముందు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో మద్దిశెట్టి

మాట్లాడుతున్న మద్దిశెట్టి శ్రీధర్

రవీంద్ర, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, కొర్రి ముసలయ్య, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్, నాయకులు సానికొమ్ము తిరపతిరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి ఎర్రయ్య పాల్గొన్నారు.

గ్రోత్‌సెంటర్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

- ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీకి జనవరిలో ఎన్నికలు నిర్వహిస్తాం
- కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్

ప్రజాశక్తి-గ్రోత్‌సెంటర్

గ్రోత్ సెంటర్ అభివద్ధికి రాబోయే 40 ఏళ్ల అవసరాలను దష్టిలో పెట్టుకుని సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. శుక్రవారం మద్దిపాడు మండలంలోని గ్రోత్‌సెంటర్‌ను సందర్శించి.. పరిశ్రమలను పరిశీలించారు. పరిశ్రమ నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశమై స్థానిక పరిస్థితులు, వారి అవసరాలను తెలుసు కున్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా)కు జనవరి నెలాఖరులోపు ఎన్నికలు నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా చూస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఇక్కడి గ్రానైట్ పరిశ్రమలను, ఇటీవల అగ్ని ప్రమాదం జరిగిన కెమికల్ ఫ్యాక్టరీని కలెక్టర్ సందర్శించి.. వాటి పనితీరు, తీసుకుంటున్న భద్రతా చర్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఈ సెంటర్లో ఏర్పాటు చేసిన టెక్‌బుల్స్ సాఫ్ట్‌వేర్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.పి.ఐ.ఐ.సి. జోనల్ మేనేజర్ జె.వెంకటేశ్వర్లు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, పరిశ్రమల ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు, కార్మిక శాఖ ఉప కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దారు లక్ష్మీనారాయణ, పారిశ్రామిక వేత్తలు ఉన్నారు.

గురుకుల కళాశాలలో జడ్పీ చైర్‌పర్సన్ తనిఖీ

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ప్రభుత్వ బాలికల గురుకుల కళాశాలను శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. డైనింగ్ హాల్ దెబ్బతిని ఉండటాన్ని గమనించారు. వెంటనే పంచాయతీ రాజ్ అధికారులను పిలిపించి.. వంటగది రిపేరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, జిల్లాపరిషత్ నిధుల నుంచి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, కౌన్సిలర్ ఖాజా పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ఆరోగ్యశ్రీ ద్వారా తొలి 'తుంటి మార్పిడి'

వెంకటరమణ నర్సింగ్ హెూం నిర్వాహకులు డాక్టర్ కె.సీతారామయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డాక్టర్ వైఎస్ఆర్ ఆరో గ్యశ్రీ ద్వారా రాష్ట్రం లోనే తొలి తుంటి మార్పిడి ఆప రేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు వెంకట రమణ నర్సింగ్ హెూం నిర్వాహకులు, ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ కె.సీతా రామయ్య వెల్లడించారు. స్థానిక వెంకటరమణ నర్సింగ్ హెూంలో గురువారం జరిగిన పాత్రి కేయుల సమావేశంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీలో తుంటి మార్పిడి సర్జరీలు ప్రవేశ పెట్టిన తరువాత తొలి సర్జరీని వెంకట రమణ నర్సింగ్ హెూంలో ఆర్థోపెడీషియన్ డాక్టర్ జీవన్ చిడితోటి విజయవంతంగా పూర్తి చేయ టం సంతోషంగా ఉందన్నారు. ప్రముఖ ఆర్థో పెడీషియన్ డాక్టర్ జీవన్ చిడితోటి మాట్లా

మాట్లాడుతున్న ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్

డుతూ మేదరమెట్లకు చెందిన దాసరి రామా రావు(60) గత 40 ఏళ్ళుగా తుంటి నొప్పితో బాధపడుతున్నాడన్నారు. అక్టోబర్ 31వ తేదీ ఆసుపత్రిలో చేరారని, నవంబర్ 3వ తేదీని తుంటి మార్పిడి ఆపరేషన్ చేయటం జరిగిం దన్నారు. రామారావు ప్రస్తుతం పూర్తిగా కోలు కున్నారన్నారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీలో తుంటి మార్పిడి సర్జరీలు చేర్చారని, ఒంగోలులో మొదటి సర్జరీ జరగటం ఆనందంగా ఉందన్నారు. సమావేశం లో డాక్టర్ కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోండి

- పంటల బీమా అమలుచేయాలి - జేసీకి రైతు, కౌలు రైతుసంఘాల నేతల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాండూస్ తుపాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని, పంటల బీమాను అమలు చేయాలని సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్‌కిషోర్‌ను ఎపి రైతు, కౌలురైతు సంఘాల నేతలు కోరారు. స్థానిక జెసి ఛాంబర్‌లో గురువారం సం యుక్త కలెక్టర్‌ను వారు కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు, కౌలు రైతు సంఘాల నేతలు మాట్లాడుతూ మాండూస్ తుపాన్ ప్రభావంతో జిల్లా అంతటా అధిక, అకాల వర్షాలు కురిశాయని, పలు రకాల పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. పొలాల్లో నీళ్లు నిలబడి పంటలు ఉరకెత్తాయని, సుమారు లక్ష ఎకరాలలో మినుము, పెసలు, అలసంద, వరి వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కంది, జొన్న, అముదాలు, వేరుశనగ పైర్లకు నష్టం జరిగిందని, సాగుకు అధిక మొత్తంలో ఖర్చయ్యే శనగ, పొగాకు,

జాయింట్ కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

పత్తి, మిర్చి వంటి పంటలకు నష్టం వాటిల్లిం దన్నారు. జిల్లాలో రైతులు, కౌలురైతులకు నష్ట పరిహారం, పంటల బీమా అమలుచేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న నష్టపరిహారం నామమాత్రంగా ఉంటుందని, ఈ క్రాప్ నమో దులో కౌలురైతుల పేర్లు నమోదు కాలేదన్నారు. పంట నష్టం నమోదులో కౌలురైతులకే పంట నష్టపరిహారం, పంటల బీమా అమలుచేయా లన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నష్టపోయిన రైతులు, కౌలురైతులందరినీ నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25,000 పరిహారం చెల్లించాలని, పంట నష్ట నమోదులో కౌలురైతులను గుర్తించి, వారికే పరిహారం చెల్లించాలన్నారు. పంటల బీమాను సమగ్రంగా అమలు చేయాలని, పూర్తి సబ్సిడీతో శనగ విత్తనాలు, ఎరువులు అందించాలన్నారు. డిమాండ్ల సాధన కోసం పరిష్కరించకపోతే ఈ నెల 19న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని నిర్ణయించారు. స్పందించిన జెసి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. జేసీని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, జె.జయంతిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎస్‌కె మాబు, టి.శ్రీకాంత్ ఉన్నారు.

భూములిస్తున్న రైతులకు న్యాయం చేస్తాం

కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు అవకాశం ఉన్న మేరకు న్యాయం చేస్తామని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ రహదారి వల్ల భూములు కోల్పోతున్న తాళ్లూరు, మల్కాపురం గ్రామస్థులు శుక్రవారం ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను కలిశారు. ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా వారికి వివరించగా, భూములు ఇచ్చే తమకు మెరుగైన పరిహారం కావాలని రైతులు కోరారు. కాగా నిబంధనల మేరకు నష్ట పరిహారం నిర్ణయించామని కలెక్టర్ వారికి తెలిపారు. అవకాశం ఉన్నంత మేరకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తామని వారికి భరోసా ఇచ్చారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈవిఎం గోదాముల పరిశీలన

స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోదాములను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శు క్రవారం తనిఖీ చేశారు. గోదాముల వద్ద కల్పించిన భద్రతను అధికారులు వివరించగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

కామర్స్ గ్రంథాలను అందజేస్తున్న దృశ్యం

కామర్స్ గ్రంథాల బహూకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మంగమ్మ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, కామర్స్ విభాగాధిపతి జి.అంజయ్య తన వద్ద ఉన్న కామర్స్ గ్రంథాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీజీ సెంటర్ గ్రంథాలయానికి బహూకరించారు. అకౌంటెన్సీ, కాస్టింగ్, మేనేజ్‌మెంట్ సబ్జెక్టులకు చెందిన సుమారు 50 గ్రంథాలను అందజేశారు. కార్యక్రమంలో పీజీ సెంటర్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణ బనాన, గ్రంథపాలకుడు ఏ.హరిప్రసాద్‌రెడ్డి, అధ్యాపక సిబ్బంది అంజయ్య మాస్టర్‌ను అభినందించారు.

మంత్రి సురేష్ చొరవతో..

సమస్యకు సత్వరమే పరిష్కారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఆ గ్రామంలో రోడ్డు సమస్య ఉందంటూ గ్రామస్తులు విన్నవించుకున్నారు. సమస్యపై స్పందించిన మంత్రి సురేష్ తక్షణమే రోడ్డు పని ప్రారంభించాలని ఆదేశించటంతో అధికారులు, కాంట్రాక్టర్ ఆ గ్రామానికి వచ్చి పని ప్రారంభించారు. పుల్లలచెరువు మండలం, గంగవరం గ్రామంలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి ఆదిమలపు సురేష్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన సమయంలో గంగవరం గ్రామంలోని ప్రధాన రోడ్డు బురదమయంగా ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు. నిధులు మంజూరై.. టెండర్ ప్రక్రియ కూడా ముగిసి పనులు ప్రారంభించలేదు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సురేష్ తక్షణమే

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

అధికారులను పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడిన అధికారులు శుక్రవారం గ్రామానికి చేరుకొని రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిఎల్‌డీవో బివిఎన్ సాయికుమార్, ఎస్ఈ కొండయ్య, ఈఈ రమేష్‌బాబు, డిఈ సుబ్బారెడ్డి, ఏఈ నాగప్ప, డేవిడ్, మండల కన్వీనర్ బివి.సుబ్బారెడ్డి, జె వెంకటరెడ్డి, గంగరాజు, జానారెడ్డి పాల్గొన్నారు.

యడ్లపల్లిలో సిఎం జగన్ పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నాగార్జున, రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 21న చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామంలో పర్యటించనున్న నేపథ్యం లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అధికారులను ఆదేశించారు. శుక్ర వారం చుండూరు మండలం, యడ్లపల్లిలో ఏ.వి.ఆర్. జిల్లా పరిషత్ పాఠశాలను మంత్రి మేరుగు నాగార్జున, కలెక్టర్ విజయకృష్ణన్ పాఠశాల గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్ ఈ నెల 21న చుండూరు మండలం, యడ్లపల్లి ఏ.వి.ఆర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబ్‌ల ద్వారా వినియోగించే బైజూస్ యాప్‌ను ప్రారంభించడానికి వస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన నేప థ్యంలో అధికారులు యుద్ధప్రాతికన పనులు చేపట్టాలని ఆదేశించారు. యడ్లపల్లి జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ముఖ్య మంత్రి సభా వేదికను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే పిల్లలకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా పార్కిం గ్ ప్రదేశాలు చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసర మైన హెలీప్యాడ్‌ను సిద్ధం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి మీడియా సలహాదారు తలసిల రఘురామ్, రాష్ట్ర విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె.భాస్కర్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఎస్పి వకుల్‌జిందాల్, ఆదనపు ఎస్పి మహేష్, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్రీనివాస్, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్‌నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, తహశీల్దార్ కనకదుర్గ, ఎంపిడిఒ సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.